Reg. No. M. 2580

సం॥ చందా రు ॥ ౪.

జమీన్ రయితు

జమీందారీ రయితుల ఆర్థిక సాంఘిక వ్యవసాయిక భాగ్యోదయమునకు

సంపుటము ౨ } శనివారము ౪-౨-33 నెల్లూరు } సంచిక ౨౨

స్వర్గములో-యింద్రసభ

—(o)—

ప్రెసిడెంటు ఎన్నికలు.

(మా ప్రత్యేక విలేఖరి-విమానటపాలో.)

స్వర్గము:- ఫిబ్రవరి 3 రాత్రి 12గంటలు

యీసంవత్సరము యింద్రపదవికి [illegible] ఏర్పడ్డవి. అందువల్ల పాతయింద్రుడు [illegible] రాజీనామా పెట్టాడు. తర్వాత క్రొత్తఎన్నికలు జరిగినవి. ఆ యెన్నికలలో దర్శి, పొదిలి, కనిగిరి వారి పేరులు కొన్ని [illegible] వెంకటనరసునాయుడు గారు ప్రతిపాదన చేసిరి. చివట [illegible] గుర్వారెడ్డిగారు ఏకీభవించేసిరి. అంతట యింద్రసభలోని సభ్యులకెల్లరికి బ్యాలెట్ పేపరు లివ్వబడెను. అందరును లోపలవెళ్ళి బ్యాలెట్టు పేపరుఫర్తీ చేయవలసినట్లు ప్రెసైడింగు ఆఫీసరు మిస్టరు యమధర్మరాజుగారు సభ్యులకు ఉపదేశించిరి. వారిలో ఉన్నత విద్య చదువుకొన్న కొందరు పోకిరి యువకులు తాము లోపలవెళ్ళి ఓటుచేయుటకు కన్నులు కానరావనియు, కర్ణ్ణ [illegible] లేవనియు, కాబట్టి ప్రెసైడింగు ఆఫీసరుగారే మార్కు చేయవలసినదనియు కోరిరి. అందుకు యమధర్మరాజుగారు సమ్మతింపనందున ఆయువకులు చేయునదేమియు లేక [illegible] లోపలవెళ్ళి ఓటు వేసిరి. (సేవకులంతా యీ కపోలకల్పితనాటకమునకు పొట్టలుబ్బ నవ్వుచుండిరి.

[illegible] 11-30 గంటలకు [illegible] [illegible] ఓట్లలెక్కించిరి. ఈక్రిందివిధముగ ఓట్లు రాబడెను.

	అభ్యర్థుల పేర్లు		ఓట్లు.
1.	అబ్బుపాలయ్యగారికి		6200
2.	దివాను పేష్ కారుగారికి	1000	
3.	మాలకొండారెడ్డిగారికి	1000	
4.	వెంకటబోట్లుగారికి	600	
	[illegible]లసుబ్బయ్యగారికి	100	
5.	నీలంరాజు పట్టాభిరామయ్య, వీరి మేనఅల్లుడుగారికికలసి	400	
6.	గొట్టిపాటిరామయ్యగారికి	600	
	చిల్లర లక్ష్మీనరసయ్యగారికి	100	
7.	సర్వర్ బేగ్ గారికి	400	
8.	కాలువుంచి శ్రీరాములుగారికి	600	
9.	కమాలుద్దీన్ గారికి	600	
10.	కొండ్రపాటి వెంకటసుబ్బయ్యగారికి	600	
11.	వి. రామచంద్రరావుదారిగారికి	200	

పై విధముగ ఓట్లు రాబడెను. యిందులో అబ్బుపాలయ్యగారికి [illegible] ఓట్లుపోలబడినందున వారినే యింద్రునిగా ఎన్నిక చేయబడెను. యిందులో 200 ఓట్లు తగవని రావలసియున్నవని సర్వర్ బేగ్ గారు యమధర్మరాజు కోర్టులో ఎలెక్షన్ పిటీషన్ వేసెదరట. కేసనపల్లి గురుమూర్తిగారికి కూడ 500 ఓట్లు రాబడినవట. అంతట గురుమూర్తిగారు లేచి తాము క్రైస్తవుడననియు హిందువులకు [illegible] నియు చెప్పినందున యిచ్చినఓట్లను తిరస్కరించెను. అందువలన వాటిని [illegible] వారికిపడవేయబడెను.

ప్రెసిడెంటు ఎలెక్షన్ అయినవెంటనే రంభ, ఊర్వశి, తిలోత్తమ మొదలగు అప్సరసలు స్వాగతగీతాదుల పాడించిరి. రంభ అభ్యర్థుల [illegible] పూలమాల వేయబోగ వారేమనుకొని [illegible] కాలుకు చుట్టుకొనిరి. ఊర్వశి తెచ్చినపన్నీరు [illegible] అభ్యర్థులవారు [illegible]. [illegible] [illegible] అందికొనిరి. యిట్లుండగా [illegible] చేసిచినవెనుక అభ్యర్థులవారికి [illegible] [illegible] నవ్వుచుండగా [illegible] [illegible]. అంతట సభ విరమించబడెను.

—

విమర్శలు.

దర్శినామినేషన్

కుమారరాజాగారు విసర్జించిన దర్శి జిల్లాబోర్డు స్థానమునకు వెంకటగిరి దివాను సుబ్బారావు గారును, పొట్లపల్లి గురప్ప నాయుడుగారును నామినేషనులు దాఖలుచేసిరి. పరిశీలననాడు గురప్పనాయుడుగారి కుటుంబీకుడు కంట్రాక్టుదారని ఆక్షేపణ బెట్టిరి. యెలక్షను ఆఫీసరుగారు ఆక్షేపణ నంగీకరించి గురప్పనాయుడుగారి పేరును తొలగించి సుబ్బారావుగారు పోటీలేకుండా యెన్నుకోబడినట్లు ప్రకటించిరి. యిట్టి ఆక్షేపణ వెనుకటి మాటు జేసినప్పుడు యెదుటి పక్షమువారి సమాధానముతో ఆక్షేపణ కొట్టివేసిరి. నేడు ఆ అభిప్రాయమును మార్చుకోవలసినంత బలవత్తర కారణము లేకపోయినను అట్లు చేయుట అధికారుల న్యాయవిచక్షణతకు లోటుకాగలదు. కుమారరాజాగారికి ఈ కార్యము హితకరమయినను యెస్టేటు దివాను, జవానులను లోకలుబోర్డులలో ప్రవేశపెట్టి జిల్లాప్రజల డబ్బుపై పెత్తనము సాగించుట లోకము ఒప్పుకొనదు. యిట్టి అనాలోచిత కార్యములే పతన హేతువు.

ముద్దుకృష్ణారెడ్డిగారు

ముద్దుకృష్ణారెడ్డిగారు బుచ్చిరెడ్డిపాళెం దొడ్ల వెంకట్రామిరెడ్డిగారి కుమారులు. వీరు అమెరికాదేశమున కరిగి వ్యవసాయిక విద్యయందు ప్రత్యేక ప్రావీణ్యత సంపాదించిరి. వీరును రామచంద్రారెడ్డిగారును ఒకతోటయందు మొలచిన మొక్కలే యయినను తావివికసనమున భేదముండుటలో చిత్రము లేదు. ముద్దుకృష్ణారెడ్డిగారి భావములు నూత్న తేజస్సునాకర్షింపనున్నవని కింవదంతిగానున్నది. వీరు "డెమోక్రాటిక్ సోషలిస్టు" అభిప్రాయముల ననువర్తించుచున్నారు. వీరుజిల్లాబోర్డుఅధ్యక్షులుగా కుమారరాజాగారితో పోటీచేయసంకల్పించుకొనిరి. కానితామనుఅలక్ష్యముగా ప్రయత్నించుటచే అంతకు ముందే కొంతపని జేసియున్న వెంకటసుబ్బారెడ్డిగారిని కాదని తానుపోటీచేయ నిన్నగింపక పోవుట సముచితమే! ఒకపక్షమున యిరువురు పోటీచేయుట నీతికిష్టము లేదు. ఆకారణముననే తానువిరమించుకొనెను. కాని వీరు రామచంద్రారెడ్డిగారి ఉరులనుతప్పించుకొని జిల్లాబోర్డు యెన్నికలలో ప్రజాపక్షమును బలపరచిన యెడల వీరియందు ప్రజలకు పూర్తినమ్మకము కలుగగలదు. అటులగాక రెడ్డిగారి మంత్రములలో తగుల్కొన్న యెడల రెడ్డిగారి వలెనే వీరును శాశ్వితనిందా కళంకముల బడయ గలరు. ముద్దుకృష్ణారెడ్డిగారు ఉన్నత పథమునందుటగాని, లేక అధోపతనమగుటగాని వీరిచేత యందేయున్నది. వెంటనే రెడ్డిగారి నూతనాభిప్రాయముల ప్రకటించుట సముచితము. జిల్లాబోర్డు యెన్నికలకు ముందే వీరియభిప్రాయముల జిల్లాప్రజలు విన కుతూహలులగుట న్యాయకోర్కెయేననిమా మనవి.

రామచంద్రారెడ్డిగారు

వీరుశాసనసభాధ్యక్ష పదవిచాలించి అప్పుడేయిటదూకిరి. పార్లమెంటరీ సాంప్రదాయము ననుసరించి వీరుయేపక్షమునను ప్రవేశించుట సాంప్రదాయ విరుద్ధము. జిల్లాప్రజలను రెడ్డిగారు వెనుక గోతిలో త్రోసిరి. అటనుండి స్వప్రయత్నములచేత బైలుపడనున్న సమయమున తిరుగా జోక్యము కలిగించుకొనుట తీరని అపవాదమునకు కారణము కాగలదు. స్వకుటుంబీయుని యున్నతికి సయితము సహించని రెడ్డిగారి యుద్దేశ్యముల నెరుగజాలకున్నారము. పదమూడులక్షల ప్రజల ఆర్తనాదముల వంకనొకమాటు రెడ్డిగారు చెవినిచ్చి ప్రజాభిప్రాయముల మన్నించ ప్రార్థన.

జిల్లాబోర్డు మీటింగు

జిల్లాబోర్డు అంత్యమీటింగు గత 31 తేది సమావేశము కాబడినది. దానిలో ముఖ్యవిషయము మార్కాపురంరోడ్డు. వెంకటగిరి జమీందారుగారినుండి 4 యకరములు కావలసియున్నది. తక్కిన భూములు రయితులనుండి సంపాదింప బడెను. యీ నాలుగు యకరములకు యిరువదివేలు తెమ్మనిరట. ఇదియెస్టేటువారి సంకుచితాభిప్రాయముల తెలుపుచున్నది. జిల్లాబోర్డులో కుమారరాజాగారు జేసిన ప్రజాసేవకు పారితోషికము కాబోలు? దమ్మిడి విలువ జేయని భూములపై యింతటి పెద్ద మొత్తముల లాగజూచుట అన్యాయము. యీకోర్కెను బట్టియే కుమారరాజాగారి ఉదారాశయములు వెలుపటి లోకముగమనించగలదు. దర్శి,కురిచేడు రోడ్డులోనుంచి పోతవరము బ్రాంచిరోడ్డున్నూ, సూలూరుపేటవద్ద ట్రంకురోడ్డులోనుంచి కోటపోలూరు బ్రాంచిరోడ్డున్నూ మట్టిపనితో సహాచేసి చాలాసంవత్సరము లయినను ఆ రోడ్డుప్రదేశము రయితులవద్ద వుచితముగ సంపాదింపబడినను ఆప్రదేశమునకుజమీందారు పొందుచున్న శిస్తును వదలుకొనుటకే యింతవరకు కుమారరాజాగారు సమ్మతింపరయిరి. ఆకారణమున ఆరోడ్డులు పూర్తినసించి పోవుచున్నవి. గవర్నమెంటు గ్రామాదులలో రోడ్డుక్రింద మార్చుటతోడనే ఆభూమిసిస్తు వదలుకొని పోరంబోకుగా గవర్నమెంటువారు మార్చివేయుదురు. జమీందారీలలో అట్లుగాక బోర్డువారు రోడ్లనువేసినను జమీందారు ఆస్థి

వైస్ ప్రెసిడెంటుగారికి కొన్ని ప్రశ్నలు.

1. వేనాటి బోలారెడ్డిగారెప్పుడైనా కంట్రాక్టుకు టెండరు పెట్టియున్నారా? ఎప్పుడు? అదియేమయినది? నవరు రెడ్డిగారికి రు 200/- లు మీరు బాకీయున్నారనుకొనా? ఏ సాధర్మ్యమున? ఎందుకు?
2. వెంకటగిరి నుండి పాతెంకోటరోడ్డు మీరుగా వచ్చు శేషయ్యగారి పేరుతో కంట్రాక్టుగా తీసుకోబడిన తర్వాత ఎస్టేటువారి కోర్టుపైవారికి వదలినది నిజమేనా?
3. అక్టోబరము బోర్డుసూళ్లలకు కొనుగోలు చేయబడిన బల్లలు రు 20/- క్రయము సంబంధము చేయబడియుండగా రు400/- లకు కొనుగోలు చేయుటకు కారణమేమి?
4. వెంకటగిరి నుండి తిమ్మాయపాలెం రోడ్డు కంట్రాక్టులో మీ అవిభక్త తమ్ముడికి భాగముండినది నిజమేనా?

పై ప్రశ్నలకు తగిన సమాధానమొసంగి ప్రజలలో గలిగిన అపోహను తొలగింప ప్రార్థన.

ఒక ఓటరు.

మునకు శిస్తువదలుకొననిదో నిరర్థకమగును. ఇకముందు గ్రామపంచాయతీలలో గూడ యీపద్ధతిని ప్రవేశము కాగలదు.

ఈ తీర్మానముపై మాలెకొండా రెడ్డిగారు, పెల్లేటి వెంకటసుబ్బారెడ్డిగారును, ఈదూరు రామచంద్రారెడ్డిరెడ్డిగారును, అనంతేమా రెడ్డిగారును మాట్లాడినమాటలు సమంజసముగనున్నవి. ఇట్టిచర్చలు జరుగుచుండగనే వైస్ ప్రెసిడెంటుగారును ప్రెసిడెంటుగారు అనారోగ్యమును చూపి గోవిందురెడ్డిగారిని కూర్చొనబెట్టి తిన్నగా జారుకొనిరి. పైకారణముల వలన జమీందారులు ప్రజా సంస్థల నెట్లుపాలించునదియు ద్యోతకమగుచున్నది.

రషియా దేశములో

రాజకీయ వింతలు.

(1) కొన్ని నెలల క్రిందట వర్తకవ్యాపారమును వర్తకులకు విముక్తముగా చేసినందున [illegible] దండనీయులైరి. ఆదేశమున వర్తకవ్యాపారము నిషేధము.

(2) రష్యా గ్రామములందు అతివేగముగ నడచుచుండ కాలమునకన్న 10 నిముషములు ముందుగా [illegible] సరియైన కాలమునకై [illegible] విధింపబడెను.

(3) ధాన్యమును వేలకొలది పుట్లను నిలువచేసి మార్కెట్టులో ధాన్యము లేకుండునట్లు చేసి ధరలు స్వలాభము కొరకు పెంచిన 4గురువర్తకులు నెలక్రిందటనే ఉరితీయబడిరి.

(4) ఏబది సంవత్సరముల వయస్సువచ్చు వరకు కాయకష్టముచేసిన ప్రతిమనిషికి ఆపై జీవితమంతయు సర్కారు వారు పింఛను యిచ్చెదరు. వృద్ధాప్యమును ఆనందముగను అనుభవింతురు,

(5) స్త్రీలకు ప్రసవించుటకు పూర్వము 1½ నెల ప్రసవించిన పిమ్మట 1½ నెలవరకు పనిలేకయే పూర్తి నెలజీతము సర్కారువారు ఇప్పించెదరు.

(6) 560 మంది జనులను మాత్రమే కల్గిన ఒక మారుమూల [illegible] ఒకచిన్న తెగవారికి ప్రత్యేకముగ ఒక విశ్వ విద్యాలయము ఒక [illegible] పాఠశాల ప్రభుత్వమువారు ఏర్పరచిరి.

(7) హానిచేసినవానికి మరణదండనలేదు గాని నా[illegible] ద్రోహము అనగా ప్రజాద్రోహము చేసినవానికి తప్పదు.

(8) రషియా రాజ్యమున కంతటికి అధిపతియైన రషియను ప్రెసిడెంటుకు నెలజీతము 200/ మాత్రమే దీనులకు [illegible] పాకీవానికి నెలజీతము రు 100/- లు తక్కువలేదు.

(8) రషియా ముఖ్యపట్టణమైన లెనిన్‌గ్రాడునందు లేక 6 స్వంత మోటారు కార్లకన్న ఎక్కువలేవు. ఇవియును ప్రభుత్వమునకు చెందినవే. ప్రభుత్వము వారుగను అనేక బస్సులను నడిపించును. ఈ ఆదాయము సర్కారుకు అనగా ప్రజలకు పోవును.

(9) ప్రతి రాత్రి 10ఘంటలకు ఒక పెద్ద గడియారము లెనిన్ గ్రాడునందు రషియా జాతీయ గీతమును పెద్దగాపాడును. ప్రజలందరు ఎక్కడివారు అక్కడ [illegible] నిలబడి [illegible] గానామృతమును.

(10) కొన్ని సంవత్సరములు జైలులోనుండవలసిన ఖైదీలు తాము జైలు [illegible] ఇంటి యందలి భార్యాబిడ్డలు అన్నములేక అల్లాడకుండునట్లు ముక్కాలుమూలయందు కోతకాలమందు సెలవుపై ఇంటికివెళ్లి వ్యవసాయపు పనులు చేసుకొని ధాన్యమును ఇంటియందుంచుకొని మరల ఎప్పటి వలెనే జైలుకు వచ్చునట్లు జైలుఅధికారులు ఒప్పుకొందురు.

కుమారరాజాగారూ?

తమ [illegible] పాలించినందులకు జిల్లాబోర్డు అధ్యక్షులరా? కుమారు తాము జిల్లాబోర్డుకు అధ్యక్షులై 2½ సంవత్సరములగుచున్నదే! ఈ కాలములో జరిగిన సమావేశములలో యెన్నిటికో (వాటికైనా చివరవరకుండక) తప్పనిసరియైన సమావేశములకైనా రాక, జిల్లాబోర్డు కార్యభారము మంత్రియైనా వహించక పోయినందులకా, ఇంకొక పర్యాయమైనను స్వయముగ నిర్వహించవలెననియా? లేక; బోర్డువారు యేకగ్రీవముగా యీజిల్లావారికే ప్రెసిడెంటుగా [illegible] తీర్మానించియుండగా రెండుసందర్భముల యందు ఐ. సి. ఎస్., ఎం. ఏలు., ప్లీడర్లు, అర్జీలు పంపుకొనగా, వారి అర్జీలను బుట్టలోవేసి, బోర్డుతీర్మానము కాలదన్ని, గోదావరి జిల్లాలో యుంటున్న [illegible] జరిపిన వెలమవారికి పంచాయితీ ఆఫీసరు ఉద్యోగము యిప్పించినందులకా? జిల్లాబోర్డు పరిపాలనను [illegible], పిలువని పేరంటముగా విదేశములకరిగి విహరించి వచ్చినందులకా? లేక దాదాపు 20 వేల రూపాయిలు బోర్డును నష్టపరచి, తక్కువ టెండర్లను నీవారు కాదని ఎక్కువ మొత్తములయినా నీవారని కంట్రాక్టులు యిచ్చినందులకా మహాప్రభో?

స్వస్థానములోని రయితులను సర్వబాధలు పెట్టి యేడ్పించుచున్నందులకా, బాబూ! లేక యింకెందులకండీ తమకీపదవి? తమరు జిల్లాబోర్డుకెక్కిన తర్వాత తమపరిపాలన చాటుభారతమంత యున్నదే ప్రభో? ఇంకే అర్హత యున్నదని చెప్పగలరండీ? శ్రీమంతులనియా? దీనిని గమనించి మీకు ఓటు ఇచ్చినవారు జిల్లాబోర్డులోనే లేరు. ఇంక ధనము వెదజల్లి, మీపని చక్కబెట్టుకొందుమను కొందురా! మీ ధనము తీసుకొని, మీకు వోటిచ్చువారు జిల్లాబోర్డులో నున్నారని యింకను తలచుచున్నారా? స్వస్థానము వెంకటగిరి సూళ్ళూరుపేట, తాలూకాబోర్డుల యెన్నికలను అప్పుడే మరచితిరా? రాజాగారూ! యింకనైనా మానుకొందురా [illegible]. మీ వస్తువులు మీ వెంటవచ్చే మీమిత్రులకు [illegible] పనులు చక్కబెట్టుకొని [illegible] వారెవరున్నారో తెలుసుకొందురా? క్షేమముగా నాలోచించి మానుకుంటే మర్యాదనుంటుందిస్వామీ!

మీ శ్రేయోభిలాషి.

జమీందారీ రైతు

శనివారము.

౪—౨—33.

నేడే!

"సమయమిది మిత్ర కార్యము చక్కఁజేయ
నికఁ దడయంగ నేల మదనీశుఁడయిన
యా సుయోధనుతోడి పోరాటమెక్కు-
యుధిష్ఠిరుఁడు మాయంశమగు ధరిత్రి."

తిక్కన

అభినవ యుగమారంభమైనది. ఆధునిక ప్రపంచమున స్వాతంత్ర్య ప్రభ లల్లడల విజృంభించు చున్నవి. రయితు రాజ్యప్రతిష్ఠాపనమే వర్తమాన రాజకీయార్థిక ప్రపంచములందు ప్రభవించు చున్నది. నెల్లూరు మండలము యీనూతన యుగము ననుగమించునా- లేక యె మునుపటివలె నిరంకుశత్వమునకు చేయూత యొసగునాయని సందియ మొదవుచున్నది. కీర్తినార్జించుటయో యపకీర్తిపాలగుటయో నేడే తేలవలెను. ప్రజలను దాస్యమో స్వాతంత్ర్యమో నేడే నిర్ణయింపవలెను.

నెల్లూరు జిల్లాబోర్డు అధ్యక్షపదవికి యెన్నికలు సమీపించు చున్నవి. చేతిక్కిన అధికారమును వదలుకొన నిష్టము లేక, నెల్లూరుమండల స్థానిక సంస్థలను తమ కాళ్ళక్రింద వేసికొనవలెనని వెంకటగిరి కుమారరాజాగారు బహుకుట్రలు కుతంత్రములు విధ్వంసకార్యములు గావించు చున్నారు. ప్రజల కష్టనిష్ఠురముల లెక్కచేయక తమకు లాభప్రదముగనున్నదని తోచినంతనే యెన్నికలను వాయిదా వేయించిరి. మూడుసంవత్సరముల వ్యవధిలో వాయిదా వేయుటచే పలువురభ్యర్థులకును, విశేష ప్రజాసమూహమునకును యిక్కట్టులు గల్గెను. అంతకుముందు సర్కిలువిభజనములలో కుమారరాజాగారు సల్పిన దురంతములు మేరలేనివి. ఓటరు యెన్నికల సందర్భములందు తమపక్షమువారికి ఓట్లనివ్వనివారిని పలు బాధలపెట్టి హింసించుటయు, వందకొలది ప్రభుత్వమువరకు యీదురంతములు పాకుటయు ప్రపంచమెరుగును. పొణకా గోవిందరెడ్డి ప్రత్యర్థియగునని తోచినంతనే మాయమంత్రముల నుపదేసించి, తమయధికార దేవతాబలమున ముగ్గునికేసి వలలో బడవేయుచు కొనుటయు లోకవిదితము. తన తాబేదార్లను, బంధువులను వీలయినంతవరకు సభ్యులుగ నోసరించియు, యితరుల యెస్టేటు కేసులను ఉద్యోగములను జూపి యాసగొల్పియు నెల్లూరుమండల స్థానిక సంస్థలను వశపరచు కొనుటములో గంభీరమయిన అంతరార్థమున్నది. జిల్లాబోర్డున కమోఘమగు సేవసల్పుచున్నామని ప్రగల్భములుపల్కు కుమారరాజాగారు పాతిలి మార్కాపురము రోడ్డుకుపయోగింపబడిన 4 యెకరముల మెట్టపొలమునకు యిరువదివేల రూప్యములు యెస్టేటునకు చెందవలెనని యెన్న జిల్లాబోర్డునకు నోటీసిప్పించినారు.

అటు జిల్లాబోర్డును వదలి యిటు వెంకటగిరి యెస్టేటు పరిపాలించిన దో సామ్రాజ్యశ్రీ మంతులెన్ని హృదయవిదారకముగ గన్పట్టును. రయితుసంఘమునకెర తమబాగోగులు విచారింప కలుగుకొనిన గోవిందరెడ్డి ప్రభృతులను పెట్టిన పలుబాధలు కనివిని యెరుగనివి. గోవిందరెడ్డి కళ్యాణమును చెన్న కోట కడిపెట్టని మానవుడెవడు, దావాలాగియు, కేసులపెట్టియు, వారంట్లమీద నరెస్టుచేసియు, తాబేదార్లను పురికొల్పియు, నానావిధములగు బన్నములకు లోనుగావించి గోవిందరెడ్డి నలయించిరి. వెంకటనారాయణరెడ్డి రయితు వర్గమున కండగనిల్చినందులకు లెక్కలేని యిమ్మముల నుడువ బెంచుటయేగాక, కోటపోలూరు గ్రామరోడ్డునకు తట్టెడుమట్టి వేయుటగూడ మానివేసిరి. యెస్టేటుల్యాండుయాక్టు సవరణ చట్టసందర్భమునను ప్రజాస్వాతంత్ర్యము నరికట్టు రెండవ ఛేంబరు సంస్థాపించు విషయమునను కుమారరాజాగారవలంబించిన విధానమునుమరువరానిది. తంజనగర తంత్రములయందును, మునిస్వామినాయుడుగారి నలమట పెట్టుటయందును, నాయక పాత్రను వహించినది కుమారరాజాగారు. ఇట్టిప్రజాకంటకములగు పనులొనర్చియు, సాహసముతో ప్రజాభ్యర్థిగ జిల్లాబోర్డుగద్దె నెక్క నూహించుట కాల మహిమగాక మరేమి?

కుమారరాజాగారికి మండల మూర్ఖాభిషిక్తము గావించుటకు తెరవెనుక జరిగెడి నాటకమును ప్రపంచము వీక్షించుచునే యున్నది. ప్రజాభిరక్తిని బడసిన కొందరు పెద్దమనుష్యులే యీనాటకమునకు సూత్రధారిత్వమును వహించియుండుట కడుంగడు విషాదకరము. కాని ప్రపంచగతిననుసరించి, పేదల జీవనకుసుమమును స్వీయ ప్రతిభకై నలిపివేయక, ప్రజాభ్యుదయము నాకాంక్షించి స్వపరిపాలనాసంస్థను దాస్యశృంఖలములనుండి విడిపింపగడంగుట శ్రేయమని వారెరుంగుట సామాన్యధర్మమని విన్నవింతుము.

జిల్లాబోర్డు సభ్యుల ధర్మనిర్వహణము మీదనే భావిస్వాతంత్ర్యయుగ సమారంగమాధారపడి యున్నది. ప్రజాహితధర్మకై పోరుసేయు ప్రజలు శాశ్వత కృతజ్ఞతకు పాత్రులగుటయో లేక రాజాగారికి ప్రజలజన్మ సత్వమును అమ్మి సోదరప్రజల కన్నీటి వరదలో నిమగ్నులగుటయో, జిల్లాబోర్డుసభ్యులు నిర్ణయించు కొనవలెను. ఓట్లు నెపాతనముతో సైరావణప్రభుత్వమును ప్రవేశపెట్టిన జమీందారిబలము

మునకు దోసిలొగ్గుదురా- అటుగాక తోడి సోదరుని గెలిపించి స్వాతంత్ర్య గీతము నాలపింతురా- యీ లోకము ప్రజాప్రతినిధులను ప్రశ్నించుచున్నది. జమీనాదారయితుల రక్తమును పీల్చి, యధికారబలమున వారు గొంతెత్తకుండ చేయుటకు ప్రయత్నించుచున్న జమీందార్ల నిర్బంధనాయకత్వమును తొలగించి తోడిజమీందారురైతుల కృతజ్ఞతకు పాత్రులు గావలయునని సవినయముగ మనవి చేయుచున్నారము. ప్రజాప్రాధాన్యతకు ఓటుచేయుటవలన భగవదర్పితమగు ప్రపంచ పరిణామమునకుతోడ్పడుచున్నారమని దలంపుడు, వ్యక్తిద్వేషములకు తావులేదు, స్వార్థపరత్వముకల మలము వన్నెపెట్టునదికాదు. సోదరమానవమానవుల ప్రాణ, మానధనములను తాత్కాలిక లాభములకు త్యాగమొనరించుట ధర్మవిరుద్ధము, రామ, రామ, యని రామునివలె రాజ్యమేలబోము, వెంకటగిరి వారియనుగ్రహమున వెయ్యేండ్లు బ్రతికియుండబోము, దేహధనవస్తు సంచయములు ఐశ్వర్యములు కీర్త్యపకీర్తులు కలకాలము నిలిచియుండును, నెల్లూరి మండల భాగ్యదేవతను నిరంకుశుని చేతికప్పగించి కడతేర్పుటయు. నోడగూర్తురో! లేక స్థైర్యమున ప్రజాస్వాతంత్ర్యమును గాపాడి స్వీయయశశ్చంద్రికల వెదజల్లుదురో- భావిచరిత్రే కాలమే నిర్ణయింపగలదు!

స్వాభిమానమా?
స్వార్థపరత్వమా?

నేను వెంకటగిరి కుమారరాజాగారు పన్నుచుండు ఎలెక్షను కుట్రలలో స్వార్థపరత్వమును, నిరంకుశ ప్రభుత్వ ప్రతిష్ఠాపనమును లక్ష్యములై యున్నవి. కానియెడల ఇంతమందియు ఒక కుటుంబము వారే రాజధానియందలి ప్రధాన పదవుల నన్నిటిని ఆక్రమించుకొన జూచుటకు కారణములేదు, చూడుడు!

ప్రధాన మంత్రి వెంకటగిరి వారి కుటుంబమునుండి బొబ్బిలికి దత్తు వెళ్ళిన రంగారావుగారు,

కృష్ణాజిల్లా బోర్డు ప్రెసిడెంటు;— ఆబొబ్బిలి రాజాగారి బావమరది మీర్జాపురం జమీందారుగారు, వీరే ఉత్తర ఖండ భూస్వాముల ప్రతినిధిగా శాసన సభ్యతను వహించి యున్నారు.

మధ్యజిల్లాల భూస్వాములతరపున శాసన సభ్యుడు:- కుమారరాజాగారి తండ్రి మహారాజావారు.

నెల్లూరు ప్రజలతరపున శాసన సభ్యుడు:- వెంకటగిరి కుమారరాజాగారు.

మొన్నటివరకు వెంకటగిరి తాలూకాబోర్డు అధ్యక్షులు:- కుమారరాజాగారి తమ్ముడు- రెండవరాజ కుమారుడు.

పొదిలి తాలూకాబోర్డు అధ్యక్షుడు:- వెంకటగిరి యెస్టేటు దివాన్ పేష్కారు.

వెంకటగిరి [illegible] స్వాధీనము [illegible], వెంకటగిరివారి బంధువు, కాపేజాగీ, జ. వి. సుబ్బారామయ్యగారు.

మొన్నటివరకు నెల్లూరు జిల్లాబోర్డు అధ్యక్షులు:- కుమారరాజాగారు.

గాలికిపొయ్యే పేలపిండి రామార్పణం.

ఆనాటి చంద్రికకు [illegible] 8 కి వస్తున్నది. మునిసిపాలిటీలల్లో [illegible] యా తీరము [illegible]. దీనివివరాలు ముందుపత్రికలో వ్రాస్తా. కావున్నేల్లు యథార్థం కనుక్కొని గాలికి పొయ్యేపేలపిండి రామార్పణం చేయబోకండి.

[illegible] మాటలో మాట. ప్రొ[illegible] అమలుంగావుంటుగాన [illegible] రైతుసన్న ముఖ్యాతపోతే బాగుంటుంది. యిస్తే [illegible] తొక్కకుండా, ఆనాడు మహాదేవయ్యర్ గారి నాటకానికి చేసినట్లు చేస్తేబాగుంటుంది.

సత్యవాది.

ఉపాధ్యక్షులు ఇప్పుడు సభ్యులు వీరి బంధువు, తాసీల్దారు, జూపల్లి వెంకటరామారావుగారు.

జిల్లాబోర్డు అధ్యక్ష పదవి కిప్పుడభ్యర్థి:- కుమారరాజాగారు.

ఏమంటారు? స్వాభిమానమా? స్వీయకులాభిమానమా? లేక నిరంకుశాధికార నిర్వహణ వాంఛయా? వీరే యిన్ని పదవులు వెంకటగిరి కుటుంబము వారు. వారిచే క్రిందివారు ఆక్రమించుకొంటే [illegible] స్వపరిపాలనమున ప్రజలు మోక్షప్రాప్త కంటు జూడగలరా? ఇక జిల్లాబోర్డు కూడా వీరి వశమైతే చెప్పాల్సిందేమి [illegible] ప్రజలబాధలు. అవిధము [illegible] గాక. నారాయణ! నారాయణ! నారాయణ!

" ఒక జీవుడు "

తాలూకాబోర్డు అధ్యక్షుల ఎన్నికలు.

విమర్శకుడు.

కష్టాలనుభవించే జాతికి దేముడే పూనికర్త యిస్తాడనేదినిజమ! దీని పాశ్చాత్యం తాలూకాబోర్డు ఎన్నికలే! పార్టీ సభ్యులు నలుగురున్నా యింక ముగ్గుర్నిచ్చి రయితు సంఘ కార్యదర్శిని గెలిపించడం దైవంగాకపోతే మరేమనుకోవాలి? యీబోర్డులో పార్టీలులేకుండా చెయ్యాలని తిరుత్తని రయితు సంఘ సభ్యులున్నూ, వేదాటివారి బంధువున్నూ అయిన గుండారెడ్డి రంగయ్యరెడ్డిగారు వచ్చారు చివరనిముషములోవచ్చినా రాజీచేసుండవచ్చు. కాని వేదాటివారే గెలుస్తారనే నమ్మకం వుండటంచేత ధృతరాష్ట్రునిమాదిరి ఏమిచేయలేక పోయ్యారు. ప్రెసిడెంటు ఎలెక్షన్ అయినతర్వాత రాజీ చేస్తామన్నారు. అదిజరుగుతుందా? వైస్ప్రెసిడెంటుకు యితర్లకు మాటయిచ్చి అప్పుడు తప్పడానికుందా? కాబట్టి రాజీకాలేదు. మొత్తానికి వేదాటి పిచ్చిరెడ్డిగారు మంచివారే! వార్ని బట్టిన చెంగల్పట్టుజిల్లా భూతం యింత చేస్తున్నది. యింతటికి వాసలపోయేమిటంటే! యికముందైనా వివాదంలేకుండా ఒకరేవున నీరుదాగితే బాగుంటుంది. యీ భారమంతా రంగయ్యరెడ్డిగారియందేవుంది.

వెంకటగిరిబోర్డు.

ఇదిఅనుకొన్నట్టే దేముడికిష్టాసింగు ఓటిచ్చి రయితుపార్టీని గెలిపించాడు. వైస్ప్రెసిడెంట తాన్నుఎదుట పక్షంలో దూర్చి నర్సరాజుకేయిచ్చి రయితుపార్టీవారి ఔదార్యం కనుపరచాలని చూచారుగాని ఆసలేహాజరుకానందువల్ల అట్లుజరిగింది కాదు. నర్సరాజుగారు, వీరాసామిరెడ్డిగారు కర్మవశాత్తుగా జమీందారుచేతులోపడ్డా ప్రజల క్షేమాన్ని గుర్తించాలనుంది, కాబట్టి యింకనైనా చీలికలులేకుండా రయితు పార్టీవారితో ఏకీభవించి కార్యక్రమం నడపడంబాగుంటుంది. స్వంతకడుపు కోసం చూచుకుంటే ఓట్లిచ్చిన వారికేమి సమాధానంచెప్పుతారు?

గూడూరుబోర్డు.

ఈబోర్డువిషయం అంతర్వాహిని ప్రవహిస్తుంది. పైకితెలియదు. తే 2 ది జరగాల్సిన ఎన్నిక ఒకవ్వుడుగూడా జరగలేదు. కాబట్టి వాయిదా పడ్డది. ముందుకార్యక్రమం ఎట్లానడుస్తుందో చూడాలె. వెంకటాద్రిమిరెడ్డిగారొక్కరే పోటీచేస్తున్నట్లు కనుపడ్డా లోపలతుర్దశాలు మరొకర్ని నడవటం కనుపడుతుంది. యిదివరకున్నట్టు చీలికలేని బోర్డు యేమాత్రం చీలికరానిస్తారా? యేదో ఒక రాజీనడిచేట్టుంది.

రాపూరుబోర్డు.

దీనియెన్నికలు తే 2 ది జరిగాయి. మైకా వర్తకుడు సుబ్బన్న చివరదాకా చూచాడు. కడప ముగ్గురే మిగిలారు. లాభంలేదనుకున్నారు. బోయి బోయి అవుదామన్నారు. తానే చెంచునరసింహాన్ని ప్రపోజుచేశాడు. పోటీలేకుండాపోయింది. కాని ఉపాధ్యక్ష పదవి సుబ్బన్నకిచ్చియుంటే కొద్ది మనిషి తిరంగావుండేది. కాని ఒప్పుకోంటేగా పిల్లవాడు. పోనీ దేగారామిరెడ్డిగారికైనాయిస్తే జరిబాగుండేది. అట్లాచెయ్యక యేలింగంలోచేరని శివయ్యగారికి దత్తంచెయ్యడం మేముడు ఒప్పుకోవడంలేదు. విద్యలో అధికుడైనా న్యాయపక్షంన్నీ యింది తనఓటును సార్థకపరచలేని అసమర్థుడైనప్పుడు వారికి తగలగట్టడం అసభ్యుల కుచితమైనా మేముమాత్రం ఒప్పుకోము. దేగారామిరెడ్డికి ఉపాధ్యక్షపదవి కట్టబెట్టి శివయ్యగారిని యిజాకేషన్ కొన్నిలుకు పంపితే బాగుండేది.

యీపత్రికంతా కారకుడైన పాతవాట్రివారి అబ్బాయి భంగపాట్లు వర్ణనాతీతం. సుబ్బన్న ప్రెసిడెంటుగాకపోయినా తానైనా వైస్ప్రెసిడెంటయితే చాలని ఆయనఉబలాటం. కాని సభ్యులంత గుడ్డివారా? వీరికి ఆచాన్సుయివ్వటానికి.

నెల్లూరుబోర్డు.

అనుకున్నది అనుకున్నట్లు జరిగుంటే అందరికీ బాగుండేది. అనుభవంలేనియువకుల మనస్సుల కలవరపెట్టేవారదులే యీభంగపాటుకు బాధ్యులు. లక్ష్మారెడ్డిగారు జమీందారులైనా ప్రజాపక్షానికి విముఖులు కారనుకుంటా? బలాబలాలు కాకుండా భగవంతుడితోడ్పాటుగూడ బాగుండాలనే దానికి యిదోకతార్కాణం. అదిసరేగాని విద్యాధికుడైన ఆనంచినసుబ్బారెడ్డిగారికేమి కర్మ కండ్లు కనుపడవు నోటితోచెపుతా వినడానికి. వీరికి మార్గదర్శకులు వెంకటగిరిలో తనకుతాను నోటితో చెప్పుకొన్న వైస్ప్రెసిడెంటుగారు కాబోలు. ఎంతటి అధ్వాన్నపురాల మొచ్చిందయ్యా! చండాలపు ఎలక్షన్లకోసరం ఆత్మగౌరవాల వధ్యపాలౌకానికి తొక్కడం అతిమాధమం. యెలెక్షన్లలో పేరుప్రఖ్యాతులు సంపాదించిన జిల్లాయెలెక్షన్ ఆఫీసరు-కాదు హెడ్ ఆఫీసరుగారిచెయ్యి యిందులో తానుమారుచేసిందంటారు. నిజమెంతట్టిరో?

కోవూరుబోర్డు.

ఇదిగూడా ప్రజాపక్షంచేతులకొచ్చిందన్నమాట. అధ్యక్షులు గోపాలరెడ్డిగారు, ఉపాధ్యక్షులు గొట్టిగుండాల బాలకృష్ణారెడ్డిగారు. యిది పోటీలేని వ్యవహారం. కాని అందరు సమ్మతించి కాకుటూరు వెంకటరమణారెడ్డిగారికి అధ్యక్షపదవి యిచ్చియుంటే బాగుండేదికాబోలు? అసంబ్లీ మెంబరంతటివాళ్ళ యీఅధ్యక్షపదవిచేతకైనా గౌరవం దక్కపోవటంలేవన్నా!

కోవూరు మొదలుదక్షిణాన అన్నిబోర్డుల్లో అయిదు ప్రజాపక్షంవారే నన్నమాట. తక్కిన ఒకటిగూడా తప్పకుండా మనకేవస్తుంది.

కావలి మొదలు దర్శివరకు.

కావలిబోర్డు అధ్యక్షుల్లు హరిశ్చంద్రారెడ్డిగారే! వీరు జమీందారు పక్షమా? రయితు పక్షమా తెలుసుకోవ టూరుకు 9 తేదే! రెడ్డిగారు ముందు రానున్న అపవాదాల తప్పించుకోవాలంటే జమీందారు పక్షానికి తిలోదకాలు వదలాలె. ముందు ముందు రయితుపక్షానికేజయం. నేడు కండ్లెదట సంగతులు చూస్తే లాభంలేదు. మరియురానుంది మున్ముందుగ. ఉపాధ్యక్షుడు పేరుగన్న జమీందారీ రయితుబిడ్డ గొట్టిపాటి సుబ్బానాయుడుగారు. వారి సన్నాగాన్ని మాత్రం మేము ఒప్పుకోము. రెడ్డిగార్ని జమీందారుకు ఓటివ్వకుండా చేయడంలో వీరి కృషిగూడ అవసరం.

కందుకూరుబోర్డు.

అబ్బాయినాయుడుగారే యెన్నుకోబడిరి. వీరు సౌజన్యత, ప్రసన్నభావాల్లోలోటులేదు కాని పరపక్షాన్ని దూషించుటలో వీరి బూటుక్కాల్చూచినప్పుడున్నూ, మీర్జాపురం పత్రిక "దేశసేవ" లోని "కోట్లకుపడిగెత్తిన జమీందార్లు (అప్పులకు కాబోలు)" అను దంభోక్తులు జూచినప్పుడున్నూ గుండె జలదరిస్తుంది. అదెట్లున్నా వీరు, కసిగిరిరెడ్డిగారు, జిల్లా ప్రజలపై కసితీర్చుకోవడం యెందుకు? జమీందార్లకు పట్టాభిషేకాలకంటె తామే ప్రయత్నించుతుంటె సర్దుకు సమాధానం చెప్పొచ్చుగా. ముందురాబొయ్యే కాలాన్ని గమనించి నాయుడుగారికథం ప్రజాభిప్రాయాన్ని అనుసరించి తోలడం బాగుంటుంది. సాగుతున్న తెగదాయని కాలానికి అడ్డునడవటంబాగులేదు. యీలాటి అభిప్రాయాలుండే కోట్లకు పడిగెత్తిన జమీందార్లకే అర్ధరాత్రిలేకాలమొచ్చినప్పుడు తక్కినవార్ని గూర్చి వర్ణించడమెందుకు?

కనిగిరిబోర్డు.

యీబోర్డుఅధ్యక్షుడు కె. మాలకొండారెడ్డిగారు కావడం ప్రజాపక్షం ఒప్పుకోదు. రెడ్డిగారు ముందు జిల్లా పరిస్థితులగూర్చి యేకరువుపెడుతుంటే అన్ని ఒప్పుకొంటేవిన్ని ఏమియెట్లున్నా కలుగుచే

లంచపు కేసు.

డిసెంబరు నెల 24 తేది పెన్నడివిజను రామగాలపాడెం కాపురస్థుడు వెంకటాద్రి నాయుడు బోడపాటిపాడు గ్రామములో ఒకటిన్నర ఎకరములు కొని పోడపాడు అగ్రహారీకులవల్ల రిజిస్టరు తీసుకొని కోర్టు వారి ప్రమాణముగా వెంకటాచలం పట్టెదారు వద్ద ఆ రోజు పిర్కా రెవిన్యూ ఇనస్పెక్టరు సూరయ్యగారు అడ్డగించి అతనివద్దనున్న రిజిస్టరు పెట్టెను అటకలో పెట్టి అతనివద్ద రు 400 లు లంచము తీసుకొని వదలిపెట్టినారు.

కాబట్టి యీ విషయమును కలెక్టరు తహసీలుదారుని వారు విచారించి యీ అక్రమ లంచము తీసుకొనిన రెవిన్యూ ఇనస్పెక్టరు గారిని విచారించి తగుశిక్ష విధింతురని కోరుచున్నాను.

కారంలక్ష్మి రెడ్డి.

రామచంద్రారెడ్డిగారు చెప్పినట్లు పోవాలంటారు. యీలాంటి స్వతంత్ర భావాలు లేనివారు యేమిదేశాన్ని బాగుచేస్తారు? "కట్టెవంకపొయ్యికేరుస్తుంది" న్నట్లు యిట్టివారిని కాలమేబాగుచేస్తుంది. యేపక్షానికి చెందినా యేమి. మా కొండారెడ్డిగారన్నా అధ్యక్షులుగాయుంటే బాగుండేదేమో?

పొదిలిబోర్డు.

ఈబోర్డులో రెడ్డిగారు చేసిన దుష్కార్యమునకు ప్రాయశ్చిత్తం మనువుగూడా వ్రాయలేదు. కానిదేశసౌభాగ్యాన్నికలగచేటప్పుడైనా పశ్చాత్తాపపడితే పరిహారమౌతుంది. వీరినిగూర్చి పూర్వం నాహృదయం సంపాదించిన మంచితనాన్ని అడ్డుపెట్టినా నాకలం ఒప్పుకోవడంలేదు విమర్శించకుండటానికి నేనేమిచేసేది. దర్శి, పొదిలిలో వీరు జమీందారు కొరకు చేసిన సత్కార్యములు నోరులేని ప్రజల్లో సైతము ఆవేశము పుట్టిస్తుంది. స్వతంత్రభావాలున్నాయనుకొన్న వీరిని యింత తుంగదీసిన స్వార్థపరత వ్యక్తపరచలేకున్నాము. మాకినేని నరసయ్య, వైస్‌ప్రెసిడెంటు, వీరు, వెంకటగిరినుండి (నవంబరు తే 13 ది రాత్రి కాబోలు) నెల్లూరుకువచ్చి నరసయ్యకు కంట్రాక్టు సంబంధం కాకితంమీద వదిలించటానికి సిద్ధపడ్డ పత్రికలోను, జనవరి తే 4 ది రాత్రి పొదలకూరులో కుమారరాజాగారి వెంటవచ్చి వచరించిన(?) అసంబద్ధ కార్యక్రమంలోను, దర్శిబోర్డు అధ్యక్ష ఎన్నికల కుముందు రాత్రి నడిపిన అమూల్య సంధానములోను వీరికాపేక్ష(?) జమీందారుని యేకేసుల పైలులో కట్టిపెట్టెనో?

కురిచేడు వార్తలు.

అమధ్య కుమారరాజాగారు ఎలక్షను ప్రచారములో యిచ్చటనిరుడు పేరోలగము చేసిరి. రైతులెల్లరు విచ్చేసి తమకుండు కష్టముల తీర్చుటకు అర్జీల నిచ్చిరి. ఇదివరకిచ్చిన అర్జీలన్నియు బుట్టదాఖలా చేయుచున్న క్రింది అధికారుల చేతికే యీ అర్జీలన్నియిచ్చి బుట్టదాఖల కేయించిరి. వచ్చిన పెద్దరయితుల నెవ్వరిని మర్యాద చేయలేదు. కరణాలకు చూపుచున్న ఆదర మర్యాదల నయితే చూపలేదు. శ్రీవారి ఆగమన సాదర్భమున తహసీలుదారుగారు పిలుపించిన బోగంజట్లు, పాటకచ్చేరికి పిలిపించిన పాటకులు, కుమారరాజాగారి ప్రోగ్రాములోవాళ్ళలో మూడు రోజులుండిరి. వీరికికట్నములు యిట్టనందున తహసీలుదారుగారికి రు 700/-లకు రిజిష్టరు నోటీసు నిచ్చిరట. యీ మొత్తము ఖజానాలో రిక్రూంచిమొంటు(?) లెక్కన ఖర్చు వ్రాతురో? కరణాలకు దామాషా వేయుదురో? రయితులనెత్తిపై రుద్దుదురో? తెలియకున్నది.

పురవాసి

గోబాక్—కుమారరాజా!

వెంకటగిరి కుమారరాజాగారు?
మీకుజిల్లాబోర్డు కావలయునా?

మీరుగొప్ప రాజకీయ వేత్తలని జిల్లాబోర్డును మీకు మూర్ధాభిషేకము సల్పుమని కోరుచున్నారా! లేక మీరు గొప్పవిద్యావంతులని వరింపమనుచున్నారా- లేక మీరుగొప్ప అనుభవేత్తలని మిమ్మాలింగనము చేయమనుచున్నారా- లేకసరియగు సంరక్షకుడవని బోర్డును హస్తగత మొనర్పమను చున్నారా-

మీరు మూడు సంవత్సరములుగ జిల్లాబోర్డును మెటుల నిర్వహించినది ప్రజలకు, సభ్యులకు తెలియదనుకొనుచున్నారా- బోర్డువ్యవహారముతే యేటగలిసినది తెలుసుకొనగోరకయు, మీటింగులకు సైతము హాజరుకాకయు, అధ్యక్ష సభ్యత్వ పదవులను కోల్పోయిన వెలసినీరుడవని, స్వార్థత్యాగివని, మరల అధ్యక్షపీఠమెక్క పరుగులిడుచున్నారా. మీస్వస్థానమగు వెంకటగిరిమందు అంతఃపట్టికొట్టి పెన్ను తగిలిన మన్నును సరిగ తుడుచుకొనకయే జిల్లాబోర్డును వశపరచుకొన నెంచుచున్నారు కదయ్యా. మీయెస్టేటునే పాలించుకొనుటకుపోరక, శ్రద్ధ, శక్తిలేక, రయితుల అధోగతిపాలుచేసిన మీపరిపాలనాదుస్థితి సభ్యులకు తెలియదను కొనుచున్నారా- మీజమీనా రయితులఘోష మారుమూలల ప్రతిధ్వనించుచున్నదే! పొదిలె మాచ్యాపురగోడ్డునకు రయితులు భూములను వుచితముగనిచ్చియుండ మీరు 4 యకరములకు 20,000 రూపాయలు కోరుటకు నోరు మెటుల వచ్చినదయ్యా- జిల్లాబోర్డు మీయిష్టము వచ్చినట్లు పెండుటకు మీయింటి ఆవులనుకొంటిరా- మీరును, మీవీపు తట్టుచుండువారును యెన్నివిశ్వప్రయత్నములు సలిపి, తలక్రిందులుగ తపమాచరించి సభ్యులలో గలవ్యక్తిగతభేదాభిప్రాయములపై ఉచ్చులబన్ని, కక్షలపెంచి ప్రజాభిప్రాయమును అరికట్ట జూచుటయికి మీరుసాగనిచ్చియని తెలిసికొనుము.

జిల్లాబోర్డు సభ్యులారా- మీకు వ్యక్తిత్వములేదా- రెడ్డి, రాజాగార్ల టక్కుటమారములకును, మంత్రప్రయోగములకును కీలుబొమ్మలనిపించు కొందురా! బొమ్మలకొలువులోని బొమ్మలే మీకన్న మేలనిపించుకొందురా! స్వార్థపరుల వుచ్చులలో తగుల్కొందురా! మీరొకమారు దైవముసాక్షిగ నిదుకొని, హృదయముపై చేయివేసుకొని పరీక్షించుకొనుడు. ప్రజాసౌఖ్యమే మీరభిలషించునెడల, బోర్డు సక్రమ పరిపాలనమే మీరుకాంక్షించు నెడల, రయితాంగక్షేమాభివృద్ధినే మీరాసించు యెడల, మీస్వగౌరవమును కాపాడుకొనదలచినయెడల, మీవ్యక్తిత్వమును బహిర్గతపరచి, "గోబాక్, కుమారరాజా" అను ఆదేశము నొసంగుడు.

సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రకాశకుడు, నెల్లూరు, వెంకటాద్రిమానాయుడు, జమీందారీ రైతు ముద్రాక్షరాలయం, రాజవీధి, నెల్లూరు.